17 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,30 మే 2024


# అత్యాచార యత్నానికి పాల్పడిన టైలర్

## - కొలతలు తీసుకుంటానంటూ అసభ్యకరప్రవర్తనపై అరెస్టు

**కైకలూరు,మేజర్ న్యూస్:** సభ్య సమాజం తలదించుకునేలా ఉంది ఈ ఘటన. కైకలూరు పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం తండ్రి లేదు.. తల్లి సంరక్షణలో 6వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక (12) కు సంబంధించిన ఈ ఘటనపై తల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో ఇచ్చిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మధ్యాహ్న సమయంలో తన కుమార్తె సోడా తీసుకురావడానికి కిళ్ళి కొట్టుకి వెళ్లి తిరిగి వస్తుంటే నాకు అన్నయ్య వరుస నా కుమార్తెకు మామయ్య అని పిలిచే సుల్తాన్ టైలరింగ్ చేసే వ్యక్తి తన కుమార్తెను డ్రెస్ కొలతలు తీసుకుంటానని చెప్పి కొలతలు తీసుకుంటూ చాతిపై చెయ్యి వేసి అసభ్యకరంగా ప్రవర్తించాడు.ఈ విషయం తన కుమార్తె నాతో చెప్పగా విషయంపై పెద్దలలో పెట్టిన సరైనా సమాధానం చెప్పకపోవడం గమనార్హం. న్యాయం కోసం టౌన్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు ఇవ్వటం జరిగిందని తెలిపారు. స్పందించిన పోలీస్ శాఖ నిందుతుడని అదుపులోనికి తీసుకొని. ఫోక్సో కేస్‌తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని సీఐ రఘు తెలిపారు.

# ఓట్ల లెక్కింపు కోసం అన్ని విధాలా సన్నద్ధం

## - జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజర్న్యూస్ :** ఏలూరు జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తిచేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. న్యూఢిల్లీలోని నిర్వచన్ సదన్ నుంచి బుధవారం సార్వత్రిక ఎన్నికలు-2024కౌంటింగ్‌సన్నద్ధతపైఅన్నినియోజకవర్గాల ఆర్వోలు ,జిల్లా ఎన్నికలఅధికారులు, పోలీస్ కమిషనర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లోజిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ వచ్చే నెల 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టామని, కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఏలూరు నగర శివారులోని సర్.సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఏలూరు జిల్లాకు సంబంధించి ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల ఈవిఎంలను మూడంచెల భద్రతా ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచడం జరిగిందన్నారు. ఈ ప్రాంగణంలోనే ఓట్ల లెక్కింపుకు 8 కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేశామన్నారు. జిల్లా ఎస్పీడి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన శాంతి భద్రతా చర్యలను చేపట్టామన్నారు. 30,144సెక్షన్‌లనుఅమలు చేస్తున్నామన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లోజాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,ఐటిడిఎ పిఓయం.సూర్యతేజ,డిఆర్ఓడి.పుష్ప మణి,రిటర్నింగ్‌అధికారులు ఎన్ఎస్ కె.ఖాజావలి, యం.ముక్కంటి,కె.అద్దయ్య ,వై.భవానీ శంకరి ,కె.భాస్కర్, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వర రావు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కోసం తగిన ఏర్పాట్లు

## - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్

**భీమవరం,మేజర్ న్యూస్:**ఓట్ల లెక్కింపు కోసం తగిన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని,దాదాపుఅన్నిఏర్పాట్లు పూర్తి కావస్తున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ న్యూఢిల్లీ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్‌కు వివరించారు. బుధవారం న్యూఢిల్లీలోని నిర్వచన్ సదన్ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కౌంటింగ్ సన్నద్ధతపై డిఈఓలు,సీపీలు, ఎస్పీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు,శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను,తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. స్థానిక కలెక్టర్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల,జిల్లా జాయింట్ కలెక్టర్,ఉండి ఆర్వో సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, నియోజకవర్గాల ఆర్వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో జూన్ 4న చేపట్టనున్న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు,చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లకు కౌంటింగ్ కేంద్రాలను,స్ట్రాంగ్ రూమ్‌లను స్వయంగా చూపించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ జిల్లాలో రెండు చోట్ల కౌంటింగ్ కేంద్రంల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల పోలింగ్ జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించామని,కౌంటింగ్‌ప్రశాంతంగా నిర్వహించడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోరిటర్నింగ్‌అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### శిక్షణాతరగతుల్లో దేశ నాయకుల చరిత్రపై వివరణ

**నరసాపురం,మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు జరుగుచున్న వేసవి శిక్షణ తరగతులు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు కొనసాగుతున్నాయి. బుధవారం పిల్లల చేత పుస్తక పఠనం ,పత్రిక పఠనం చేయించడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ , భగత్ సింగ్ జవహర్లాల్ నెహ్రూ ,ఝాన్సీ లక్ష్మిబాయి, మదర్ థెరిస్సా ,దేశ నాయకుల జీవిత చరిత్రలు చదివించారు. వై ఎన్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పొన్నాడ సుబ్రహ్మణ్యం రిసోర్స్ పర్సన్ గా పాల్గొని పిల్లలకు రసాయన శాస్త్ర పరిచయ వాక్యాలు చెప్పారు. పరమాణువు, అణువు మూలకాలు ఫార్ములాస్ పిరియాడిక్ టేబుల్స్ సులభమైన విధానములో గుర్తు పెట్టుకోవడం గురించి వివరించారు.పిల్లలకుఆర్టిస్ట్ తోట శ్రీనివాస్ చిత్రలేఖనంలోశిక్షణ ఇచ్చారు. స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్ ప్రాణాయామం, వజ్రాసనం గురుంచి వివరించారు. తామరపుకృష్ణ కరాటేలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుధీర్ మోహన్,సూర్యం బాబు, ఈదప్రకాశం,జి. శ్రీనివాస్, మనోజ్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు జూన్ నెల ఏడో తేదీ వరకు జరిగే శిక్షణా తరగతులును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గ్రేడ్ వన్ లైబ్రరీ యన్ కేజే ఎస్ ఎల్ కుమారి తెలిపారు.

### పాలిటెక్నిక్‌లో 60 శాతం మందికి ఉద్యోగాలు

#### - స్వర్ణాంధ్ర చైర్మన్ కె వి సత్యనారాయణ

**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** తమ కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్న 60 శాతం మందికి క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు లభించాయని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి లు తెలిపారు. బుధవారం ఈ ఏడాది ఫిబ్రవరి నుండి వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 97 మందికి ఉద్యోగాలు లభించినట్లు తెలిపారు. ఈ ఏడాది డీసీఎంఏ సీట్లు 270కి పెంచినట్లు తెలిపారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కిరణ్మయి మాట్లాడుతూ 18 ఏళ్లకే ఉద్యోగం పొందే అవకాశం పాలిటెక్నిక్ కోర్స్ లోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, హెచ్ఓడిలు పాల్గొన్నారు.

### రుతుక్రమంపై కిశోర బాలికలకు అవగాహన

**పెనుగొండ,మేజర్ న్యూస్:** రుతుక్రమం గురించి ఆడపిల్లలు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సిడిపిఓ ఎ.కృష్ణ కుమారి అన్నారు. కిషోర బాలికలకు రుతు క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని పెనుగొ ండలోని వేంద్ర వారి వీధి అంగన్వాడి కేంద్రం 136 నందు నిర్వహించారు. ఈసందర్భం గా ఋతుక్రమం సమయంలో అపోహాలు, నిషేధాలపై అవగాహనతో పాటు వారు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి ఐసీడీఎస్ సిడిపిఓ ఎ.కృష్ణ కుమారి వివరించారు. ఐరన్, ప్రోటీన్ పుష్కలంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎం.విజయ కుమారి మాట్లాడుతూ రోజూ మంచి సమతుల ఆహారం,ఋతుక్రమ సమయంలో మంచి శక్తినిచ్చే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతించిన రావిపాడు - మేజర్‌కు న్యాయం జరిగేనా ?

## - విజయలక్ష్మి ఆత్మహత్యాయత్నం అడ్డుకున్న పోలీసులు

**పెంటపాడు,మేజర్ న్యూస్:** పెంటపాడు మండలం, రావిపాడు గ్రామంలో రెండు రోజులుగా ఉద్రిక్తతగా ఉన్న గ్రామం బుధవారం శాంతించింది. ఉదయం రెవెన్యూ సిబ్బంది మేజర్ కుటుంబ సభ్యులకు మెమో ఇవ్వడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రెవెన్యూ అధికారులు 24 గంటలలో నిర్మాణం చేసిన స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ఆవేదన చెందిన సుబేదార్ భార్య విజయలక్ష్మి ఆత్మహత్యాయత్నానికి వడిగట్టింది. వెంటనే స్పందించిన డిఎస్పి మూర్తి, సిఐ రమేష్, సిఐ సుబ్రహ్మణ్యంవారి సిబ్బంది ఆమెపై నీటిని పోసి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఉన్నతాధికారులు సూచించిన స్థలంలోనే తాము ఇంటి నిర్మాణం చేశామే తప్ప ఆ నెంబర్లు ఆ వివరాలు మాకు తెలియదు దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు ఫోటోలు మా వద్ద ఉన్నాయంటూ సుబేదార్ కుటుంబ సభ్యులు వాపోయారు. ఇదిలా ఉంటే రెవెన్యూ అధికారుల వాదన మరోలాఉంది. ప్రభుత్వం సుబేదారుకు కేటాయించినది 333/1ఎ2 స్థలమని కానీ వారు 351లో నిర్మాణం చేపట్టారు అంటూ నోటీసులు సుబేదార్ కుటుంబానికి అందించే ప్రయత్నం చేశారు. 351 స్థలం వివాదంలో ఉండడం వీఆర్వో సుబేదార్ కుటుంబానికి 333/1ఎ2 స్థలం చూపించటం వంటి విషయాలన్నీ రెవెన్యూ అధికారుల తీరును తప్పుపట్టే విధంగా ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.

**డి.ఎస్.పి మూర్తి పత్రిక సమావేశం**

బుధవారం సాయంత్రం తాడేపల్లిగూడెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో డిఎస్పీ మూర్తి మాట్లాడారు. పోలీసులు ఎంతో సంయమనం పాటిస్తూ పరిస్థితిని అదుపులోకి తీసుకొని ఎందుకు తీవ్ర కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. నలుగురు పోలీసులకు తీవ్ర గాయాలు కావడంతో పాటు సుమారు 20 మందికి గాయాలయ్యాయని గ్రామంలో ఉన్న పరిస్థితి దృష్ట్యా వారు చివరి నిమిషం వరకు విధినిర్వహణలో ఉన్నారని తెలియజేశారు. సుబేదార్ కుటుంబంకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ సామాజిక వర్గం వారికి పై పలు కేసులు నమోదు చేసినట్టు అదేవిధంగా సుబేదార్ కుటుంబీకులు ఎస్సీ కుటుంబీకులపై దాడి చేసినట్లు ఇరువర్గాలు కేసులు పెట్టుకున్నారని వీటితో పాటు పోలీసులపై రాళ్లు రూబిన సుమారు 60 మందిపై కేసులో నమోదు చేస్తున్నామని పూర్తి వివరాలు సేకరించిని తదనంతరం ఈ సంఘటనకు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేస్తామని తెలియజేశారు. ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గ్రామంలో పోలీసుల బలగాలు శాంతి భద్రతల విషయంలో పహారా కాస్తారని తెలియజేశారు.

# పారదర్శకంగా ఉపాధి హామీ పనులు

## - లోటుపాట్లు కనపడితే అధికారులు, సిబ్బందిపై చర్యలు

**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలు చేయబడుతున్న వివిధ పనులు,ఫీల్డ్, ఫీడర్ చానల్స్ చెరువులలో పూడికతీత, హౌసింగ్ 90 దినాలు, తదితర పనులపై డ్వామా పిడి,టెక్నికల్ అసిస్టెంట్లు, ఇసీలు, ఏపివోలతో బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మండలాలు వారీగా జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ యం-బుక్,తదితర రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసి, సమర్థవంతంగా పనులను నిర్వహించాలన్నారు. అర్హత కలిగి ఉపాధి హామీ పనులు అడిగిన ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించి, వారికి సకాలంలో నగదు చెల్లించాలన్నారు. పని ప్రదేశాలలో వేతనదారులకు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. త్రాగునీరు, ఓఆర్ యస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచి,పనులలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. త్వరలో జాతీయ ఉపాధి హామీ పనులు తనిఖీలు చేస్తానని, పనులలో లోటుపాట్లు కనపడిన యెడల సంబంధిత అధికారులను, సిబ్బందిని శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి యం.ప్రభాకర రావు, జిల్లా లోని టెక్నికల్ అసిస్టెంట్లు, ఇసీలు, ఏపివోలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్ రాసలీలలు

## - ఉద్యోగం నుండి తొలగింపు
## - పోలీసు కేసు నమోదు
## - ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.రాధాకృష్ణ వెల్లడి

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** విధులలో నిర్లక్ష్యం వహిస్తూ సబ్ స్టేషన్‌లో ఒక మహిళతో నగ్నంగా నిద్రిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ మహేశ్వర రెడ్డి రాసలీలలు వెలుగు చూశాయి గ్రామస్తుల ఫిర్యాదుతో విద్యుత్ శాఖా అధికారులు స్పందించి అతడిరి ఉద్యోగం నుండి తొలగించి పోలీసు కేసు నమోదు చేశారు. మంగళవారం రాత్రి నుండికరెంట్‌సరఫరాలో అంతరాయం కలగడంతో సబ్ స్టేషన్‌లోకి స్థానికులు వెళ్లిఉన్నతాధికారులకు సమాచారం అందించారు. జంగారెడ్డిగూడెం టౌన్ యందు గల పర్రెడ్డిగూడెం సబ్ స్టేషన్ యందు షిఫ్ట్ ఆపరేటర్ గంగు మహేష్ రెడ్డి బుధవారం తెల్లవరుజామున3గంటలకువిద్యుత్తు అంతరాయం పట్ల సమీప ప్రజలు సబ్ స్టేషన్‌కు వెళ్లగా మద్యం మత్తులో స్పృహలో లేకుండా మహిళతో నగ్నంగా ఉన్న సంఘటన జరిగినది. దీని మీద ప్రాథమికంగా దర్యాప్తు చేసి షిఫ్ట్ ఆపరేటర్‌ను శాశ్వతంగా విధుల నుంచి తొలగించడం జరిగిందని,అతని పైన జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడంజరిగిందని తదుపరివిచారణజరిపి భాద్యులపైన కఠినమైనా చర్యలను తీసుకుంటామని జంగారెడ్డిగూడెం, ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ రాక

**భీమవరం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం భీమవరం రానున్నట్లు జిల్లా కలెక్టం,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు కృష్ణాజిల్లా మచిలీపట్నం నుండి బయలుదేరి మధ్యాహ్నం 3.30 గంటలకు భీమవరం చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటల నుండి 4.30 గంటల వరకు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, విష్ణు కాలేజీ లలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను,స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేస్తారు. సాయంత్రం 4.30 గంటలకు భీమవరం నుండి బయలుదేరి విజయవాడ వెళ్తారని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా చీఫ్ విప్ ముదునూరి జన్మదిన వేడుకలు

**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు జన్మదిన వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రసాదరాజు స్థానికంగా అందుబాటులో లేనప్పటికీ ఆ పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యులు పిడి రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా పిడి రాజు కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.పలువురు ఫోన్ లైన్ లో ముదునూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైయస్సార్ పార్టీ అధ్యక్షులు దొంగ మురళి కృష్ణ, బూసారపు జయప్రకాష్, వైస్ ఎంపీపీఉంగరాల రమేష్ నాయుడు, పప్పుల రామారావు, మత్స్యకార అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ తిరుమణి నాగరాజు, వైసీపీ మండల యువజన విభాగ అధ్యక్షులుచినమిల్లిచంద్రశేఖర్,గమిడిమధుబాబు,తిరుమని రామ కృష్ణమరాజు ,తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ఓలు పూర్తి అప్రమత్తతో ఉండాలి : జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్న్యూస్:** జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు రిటర్నింగ్ అధికారులు పూర్తి అప్రమత్తతో ఉండాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయి,ఫలితాలు వెలువరించే వరకు రిటర్నింగ్ అధికారులు పూర్తి అప్రమత్తతో ఉండాలని,కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల మేరకు ఒకొక్క నియోజకవర్గంలోని 5 చొప్పున వి.వి.ప్యాట్ లోని స్లిప్‌లను లెక్కించడంలో పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని,లెక్కించిన అనంతరం వాటిని తగు జాగ్రత్తలతో భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి,ఐటిడిఎ పిఓ యం.సూర్య తేజ,డిఆర్ఓ డి.పుష్ప మణి,రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్ కె.ఖాజావలి,యం.ముక్కంటి, కె.అద్దయ్య,వై.భవానీ శంకరి,కె.భాస్కర్, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ సేవలు

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** పెద్ద తాడేపల్లి లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏర్పాటుచేసిన అభినందన సభ ప్రధానోపాధ్యాయులు రాజారావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా జోన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు హాజరుయ్యారు. 2024లో పదవతరగతి పరీక్షలలో ఉత్తేర్ణత సాధించిన విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు సన్మానం చేశారు. 82 మంది విద్యార్థులు పది పరీక్షలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని వీరికి అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ప్రశంస పత్రాలు 316జి గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాలరావు అందజేశారు. పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహం దేశ అభివృద్ధి కి తోడ్పాటు అని నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా గురుకుల పాఠశాల బోధన సిబ్బంది కి ప్రిన్సిపాల్ కు అభినందనలు అన్నారు. లయన్ మునగాల జితేంద్ర కుమార్ మిఠాయలు పంచారు. శ్రేష్ఠ కు ఎంపిక ఐన విద్యార్థులకు సత్కారం జరిపారు ఈ కార్యక్రమంలో గురుకులపాఠశాల ఉపాధ్యాలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న విద్యుత్ ఉద్యోగులు

**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం నవాబు పాలేనికి చెందిన గిద్ద నవీన్ వెంకటమనేశ్వరరావు అనారోగ్యంతో సహాయం కోసం ప్రకటన చేశారు. ఏ ప్రకటనపై స్పందించిన 150 మంది విద్యుత్ ఉద్యోగులు స్పందించి 82,000 ఆర్థిక సహాయాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు పట్టణ ఏ డి ఈ ఆకుల సతీష్ యూనియన్ సభ్యుల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకి అందజేశారు.

## రావిపాడు ఘటనపై కలెక్టర్‌ను కలిసిన సైనిక ఉద్యోగి కుటుంబం

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదిలేదు
- అధికారులతో మాట్లాడి తగు న్యాయం చేస్తానని హామీ

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. ఒక సైనిక ఉద్యోగికి పెంటపాడు మండలం రావిపాడులో కేటాయించిన స్థలంలో నిర్మాణంపై చెలరేగిన వివాదాన్ని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం మార్చి నెలలో ఒక సైనిక ఉద్యోగికి రావిపాడులో 3 సెంట్లు భూమిని కేటాయించడం జరిగిందని, ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టగా రెవెన్యూ వర్గాలు ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని, మీకు కేటాయించిన స్థలం వేరే సర్వే నంబర్ లో ఉందని, ప్రస్తుతం నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరడం జరిగింది. ఈ స్థలంలో నిర్మాణం విషయమై ఆ గ్రామంలోని ఒక వర్గానికి చెందిన కొంతమంది కమ్యూనిటీ హాలుకు కేటాయించడం జరిగిందని, దీనిలో నిర్మాణం చేయవద్దని అభ్యంతరం తెలుపడం జరిగింది. కొద్ది రోజులు నిర్మాణాన్ని నిలుపుదల చేసిన కుటుంబ సభ్యులు మరల మే 28న నిర్మాణాన్ని ప్రారంభించడంతో ఆ వర్గం ప్రజలు అంబేద్కర్ విగ్రహాన్ని ఇంటి నిర్మాణంలో వున్న పునాదులపై ఏర్పాటు చేయడంతో పాటు, సైనిక ఉద్యోగి భార్య పై దాడి చేయడంతో వివాదం చెలరేగిందన్నారు. తాడేపల్లిగూడెం ఆర్టిఓ, స్థానిక డిఎస్పి, పెంటపాడు తహసిల్దార్ స్థానిక పెద్దలు సమక్షంలో ఇరువర్గాలకు నచ్చ చెప్పడంతో వారు అంగీకరించడం జరిగిందన్నారు. స్థలం నుండి అంబేద్కర్ విగ్రహాన్ని తరలించిన సందర్భంలో ఆ వర్గానికి చెందిన కొంతమంది పోలీసులపై రాళ్లను రువ్వడంతో డి.ఎస్.పి, కొంతమంది పోలీసులకు రాళ్ళ దెబ్బలు తగలడం జరిగి ందన్నారు. రెవెన్యూ అధికా రులుఆదేశాలు పాటించకుండా నిర్మాణం నిలుపుదల చేయనందుకు సైనిక అధికారి భార్య పైన, పోలీసులు పై దాడి చేసినందుకు సదరు వ్యక్తుల పైన కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

రావిపాడులో ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉందని,ఎవరైనా ఉద్రిక్తతలకు దారి తీసేలా ప్రవర్తిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి హెచ్చరించారు. సైనిక ఉద్యోగికి కేటాయించిన స్థలంను త్వరలో అప్పగించడం జరుగుతుందని,అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని అనువైన ప్రదేశం ఏర్పాటుకు స్థల పరిశీలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ముగ్గురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు అందచేత

**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** ధనశిక్ష చారిటీస్ సంస్థ సభ్యులు తోట. లక్ష్మణ్ తల్లితండ్రులు తోట.శ్రీనివాస్ – పార్వతిల వివాహ వార్షికోత్సవ సందర్భముగా,బొల్లిగర్ల. రవితేజ యాదవ్ మాతృమూర్తి కీ.శే. బొల్లిగర్ల. హైమావతి జ్ఞాపకార్థం ముగ్గురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళ అందచేశారు. మండలం లోని తోటపల్లిలో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో కర్నూలుకు చెందిన శీపురపు. మేఘన, పశ్చిమగోదావరి జిల్లా టి.నర్సాపురంకు చెందిన ఆచంట.లిఖిత సాయి,ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంకు చెందిన యల్లనూరి హారిక లకు విశ్రాంత రైల్వే సిబ్బంది బొల్లిగర్ల రాజారావు యాదవ్ బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ధనశిక్ష చారిటీస్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యను కొనసాగిస్తున్న దివ్యాంగులకు,హీల్ సంస్థ ద్వారా కృత్రిమ కాళ్ళను అందచేయడంతో పాటు మరికొంత మంది నిరుపేద బాల,బాలికలకు విద్యను కొనసాగించుటకుతమసంస్థద్వారాఆర్థిక సహాయమందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమములో ధనశిక్ష సంస్థ ప్రతినిధులు బి.రవితేజ యాదవ్, రోహిత్ యాదవ్, పార్థసారథి యాదవ్,హీల్ కార్యదర్శి తాతినేని.లక్ష్మీ, సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్,హీల్కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతి

**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలోని రెండు వేరు వేరు ఆవాస ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు బుధవారం చని పోయినట్లు ఎస్సై. వై.సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు వీరిలో ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో చనిపోగా, మరొక వ్యక్తి చికిత్స పొందుతూ ఏలూరు ప్రభుత్వ వైద్యశాలలో చనిపోయారన్నారు. దీనిలో భాగంగా అరుంధతీ కాలనీ ఇఇ ఆవాస ప్రాంతానికి చెందిన. భీమడోలు మహాలక్ష్మిడు(38) ఏలూరు వెళ్లేందుకు బస్సు కోసం లింగం పాడు వంతెన సమీపంలో. రోడ్డు దాటుతుండగా తాడేపల్లిగూడెం నుంచి ఏలూరు వైపు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ వాహనం ఒకటి ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన మహాలక్ష్మిడు సంఘటన స్థలంలోనే చనిపోయారు. మరొక సంఘటనలో అర్జావారి గూడెం ఆవాస ప్రాంతానికి చెందిన వల్లూరి జయరాజు(58)కు ఇతర వ్యక్తులతో చిన్నపాటి గొడవలు ఇటీవల కాలంలో జరిగాయి. ఆ వ్యక్తులు తనపై దాడి చేస్తారన్న భయంతో జయరాజు ఈనెల 27వ తేదీన మజ్జిగలో ఎలుకల మందు కలుపుకొని త్రాగారు. దీనిని గమనించిన ఆయన కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జయరాజు బుధవారం చనిపోయారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## నిత్యాన్నదానానికి రూ. 2లక్షలు విరాళం

**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు భీమవరం నగరానికి చెందిన సోడిశెట్టి వీర వెంకట మోహన్ రావు కుటుంబ సభ్యులు,1లక్ష గన్నవరం గ్రామానికి చెందిన ఓ మోహన్ రావు కుటుంబ సభ్యులు 1లక్ష విరాళలు ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందజేశారు. దాతలకు ఆలయ ఏ ఈవో మెట్టుపల్లి దుర్గారావు స్వామి వారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి నిత్యాన్నదాన పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు. సూపర్డెంట్ రమణ రాజు సిబ్బంది వున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం రుచితో పాటు శుభ్రంగా ఉండాలి

**పెదవేగి మేజర్ న్యూస్ :** పాఠశాలలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచితోపాటు, శుభ్రంగా ఉన్నట్లయితే విద్యార్థులు ఎక్కువమంది పాఠశాలలలో భోజనం చేయడానికి ఇష్టపడతారని ఎండిఎం కోఆర్డినేటర్ గౌస్ మొహిద్దిన్ తెలిపారు. బుధవారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ 2 అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మిడ్ డే మీల్ హెడ్ కుక్‌లతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యండియం కుక్ లు విద్యార్థులకు భోజనం తయారు చేసే విషయంలో తగు జాగ్రత్తలు పాటించడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు అధిక శాతంలో హాజరయ్యే అవకాశం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాలల్లో వంట తయారు చేసేవారు రుచితో పాటు పరిశుభ్రత పాటించడం తప్పనిసరి అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆరు కాంప్లెక్స్ ల పరిధిలో గల వంట వారికి పోటీలు నిర్వహించి ప్రథమ, స్థానాలలో నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమణ, ఎంఈఓ బుధవాస్, తదితరులు పాల్గొన్నారు.

## సినర్జీన్ కంపెనీకి 12 మంది చాంబర్స్ విద్యార్థుల ఎంపిక

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ఆర్,జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో బుధవారం సినర్జిన్ కంపెనీ ప్రాంగణం ఎంపిక నిర్వహించింది. ఈ ప్రాంగణ ఎంపికలకు 57 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 12 మంది అభ్యర్థులను ఎంపిక చేశారని,వీరికి జీతము ఇతర ఎలివేన్స్ కలిపి సుమారు రూ.20వేలు నెలకు అభ్యర్థులకు వేతనం వుంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డా.డి వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామరాజు మాట్లాడుతూ విద్యా అనంతరం ఉద్యోగ అన్వేషణలో ఉన్న విద్యార్థుల సౌకర్యంగా ఈ ప్రాంగణ ఎంపికలు తమ కళాశాలలో చేపట్టడం ఆనందదాయకంగా ఉందన్నారు. కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సినర్జిన్ కంపెనీ సీఈఓ నల్ల దినేష్, హెచ్.ఆర్ నవ మణికంఠ అభ్యర్థులకు రిటన్ టెస్ట్,హెచ్ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఇంచార్జ్ కె.లక్ష్మణరావు, కళాశాల ట్రైనర్ కె సంతోష్ప్రసాద్,ఇతరఅధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను తనిఖీ చేసిన జెసి

**ఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను జాయింట్ కలెక్టర్, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి బుధవారం తనిఖీచేశారు. ఏలూరు లోని సర్. సి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ స్ట్రాంగ్ వద్ద భద్రతను జేసీ పరిశీలించారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈవీఎంలకు తలుపులకు వేసిన తాళాలను,తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర పారా మిలిటరీ బలగాలతో సహా మూడంచెల భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో ఆమె సంతకం చేశారు.

## అర్ధరాత్రి అక్రమ చేపల చెరువు తవ్వకం

- సరిహద్దుదారుడు పొలం ఆక్రమించిన రిటైర్డ్ ఉద్యోగి
- రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం ?

**కైకలూరు,మేజర్ న్యూస్ :** పచ్చని పంట పొలాలను అనుమతులు లేకుండా అర్ధరాత్రి వేళల్లో అక్రమార్కులు చేపల చెరువులుగా మార్చేస్తున్నారు. ఇదంతా ఒక తంతైతే సరిహద్దు దారుడైన పంట పొలాన్ని ఆక్రమించి చేపల చెరువు తవ్విన వైనం. కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఉదంతానికి దారి తీసింది మరేవరో కాదు అతనొక రిటైర్డ్ ఉద్యోగి అడ్డుకోవాల్సిన రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో రైతుల పాలిట శాపంగా మారింది. ఫిర్యాదుదారురాలు నున్న వెంకటేశ్వరమ్మ తెలిపిన వివరాల మేరకు వేమవరప్పాడు గ్రామంలో రీసర్వే నెం.239–1లో యం.33 సెంట్లు, తన కుమార్తెకు కలపి రీసర్వే నెం.239–1రులో యం.73సెంట్లు మొత్తం యం1.06సెంట్లు గల భూమిలో పంటలు పండించుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. సరిహద్దుదారుడు అయిన కరేటి మహేష్ తండ్రి కరేటి హరిగోపాల్ కలిపి వారి భూమికి ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువుగా అర్ధరాత్రుల్లు త్రవ్వి తన భూమిపై గట్టువేసి పొలాన్ని ఆక్రమించడంతో ఎందుకు వేశారని అడిగితే స్త్రీని అని చూడకుండా బండబూతులు తిట్టి నీ చేతనైన పనిచేసుకోఅని దురుసుగా మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా సరిహద్దుదారుడు తనకు తెలియపర్చకుండా కరేటి మహేష్, హరిగోపాల్ భూములను దొంగచాటుగా రాత్రుల్లు త్రవ్విన చెరువుపై చర్యలు చేపట్టి, వెంకటేశ్వరమ్మ భూమిలోనికి వేసిన గట్టును తీసివేయించి,తన భూమిని కాపాడాలని కోరారు. అనుమతులు లేకుండా సరిహద్దుదారుడునకు తెలియకుండా త్రవ్విన చెరువును పూడ్చివేసి తనకు న్యాయం చేయాలని కైకలూరు తాసిల్దార్,ఏలూరు ఆర్డిఓ, జిల్లా కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## 2న పాటల పల్లకి సినీ సంగీత విభావరి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎస్పీ బాలసుబ్రమణ్యం 78వ జయంతి జూన్ 4వ తేదీ సందర్భంగా జూన్ 2వ తేదీ ఆదివారం సాయంత్రం ఏలూరు లో పాటల పల్లకి సినీ సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేశామని హేలాపురి సింగర్స్ అసోసియేషన్ ప్రకటించింది. పవర్ పేటలోని అన్నే భవనం లో బ్రోచరావిష్కరించారు. అసోసియేషన్ కార్యదర్శి ఎస్.రవి, కోశాధికారి యు.రవిశంకర్, కమిటీ నాయకులు పి.సూర్య ప్రకాష్ ,కే.శ్రావణ కుమారి మాట్లాడారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం అనేక భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందారని అన్నారు. ఆయన 78వ జయంతి పురస్కరించుకొని ఏలూరు వై ఎం హెచ్ ఏ హాలు నందు జూన్ 2వ తేదీ సాయంత్రం 5–30 గంటలకు పాటల పల్లకి పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. 40 పాటలతో ఏలూరులోని గాయకులు పాల్గొనేలా కార్యక్రమం రూపొందిస్తున్నామని అన్నారు.

హేలాపురి సింగర్స్ అసోసియేషన్,ఏవిఆర్విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న బాలసుబ్రహ్మణ్యం సినీ సంగీత విభావరి ప్రోగ్రాంలో బాలసుబ్రహ్మణ్యం పాటల అభిమానులు,గాయకులు,కళాకారులు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బ్రోచర్ విడుదల కార్యక్రమంలో ఎమ్మెస్ లక్ష్మి ఎం.సిద్ధార్థ సాయి, లహరి, అంకిత, హిమ బిందు, జ్ఞనేశ్వభరి సాధిఖ్ , బిలాల్ పాల్గొన్నారు.

## రావిపాడు ఘటనకు రెవిన్యూ అధికారులే కారణం

- 144సెక్షన్ పేరుతో దళితులపై లాఠీ చార్జి దారుణం
- మాజీ మిలిటరీ అధికారికి స్థలం కేటాయించి,ప్రభుత్వమే ఇల్లు నిర్మించాలి

**భీమవరం,మేజర్ న్యూస్:** పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో దళిత పేటలో స్థల వివాదం ఘటన కేవలం రెవెన్యూ అధికారుల జాప్యం వలనే జరిగిందని దళిత నేతలు ఆరోపించారు. బుధవారం భీమవరంలో అంబేద్కర్ ఆలోచన వేదిక కార్యాలయంలో విలేఖర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకులభరత్ కుమార్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చీకటమిల్లి మంగరాజు,పొన్నమండ. బాలకృష్ణ విలేకరులతో మాట్లాడారు. రావిపాడు గ్రామంలో దళిత పేటకు ఆనుకొని ఉన్న ఇరిగేషన్ భూమిని సుమారు 40ఏళ్లుగా దళిత ప్రజలు ఉపయోగించుకుంటున్నారని తెలపారు. అదే గ్రామానికి చెందిన సైనిక అధికారి పలివెల నాగేశ్వరరావుకు ఇటీవల కాలంలో అధికారులు అదే స్థలంలో 3సెంట్లు ఇంటి స్థలం కేటాయించారని చెపుతూ ఇల్లు నిర్మించడం వలన వివాదం తలెత్తిందని తెలిపారు. సైనిక కుటుంబానికి 333 నెంబర్ స్థలం కేటాయిస్తే 351 నెంబర్ స్థలంలో ఇల్లు కడుతున్నారని అధికారులు తేల్చారని చెప్పారు. దళిత ప్రజలు ఇదే విషయాన్ని మూడు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళితే అధికారులు మాత్రం జాప్యం చేశారని అన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో అధికారులు జాప్యం వహించడం వలనే ఆ స్థలంలో ఇంటి నిర్మాణం వేగవంతమయ్యిందన్నారు. అంబేద్కర్ విగ్రహం తొలగిస్తుంటే ఆందోళన చేయడానికి సిద్ధపడిన దళితులపై 144సెక్షన్ పేరుతో లాఠీ చార్జి చెయ్యడం అన్యాయమన్నారు. కాబట్టి సైనిక కుటుంబానికి అధికారులు న్యాయం చెయ్యాలని, స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## 10 మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తలసేమియా చికిత్స కేంద్రంలో పదిమంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించామని జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో రక్త యూనిట్ల నిలవలు తగ్గుతున్నాయని, అయినప్పటికీ క్రమం తప్పకుండా రక్త మార్పిడి జరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తల సేమియా, సికిల్ సెల్ ఎనీ మియా మీద ప్రత్యేక వైద్య నిపుణులతో క్యాంపులను కూడా నిర్వహిస్తున్నామని. ఈరోజు తల సేమియా సికిల్ సెల్ ఎనీమియా చిన్నారులకు,వారి సహాయకులకు 25 మందికి మానవత సభ్యులు ఎం.సౌమ్య, రవి దంపతులు భోజనం ఏర్పాటు చేశారని,కోనేరు రవీంద్ర డ్రై ఫ్రూట్లను పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, డాక్టర్ జి స్పందన, మానవత సభ్యులు ఎం సౌమ్య, కే రవీంద్ర, రత్నాకరరావు, అజయ్ బాబు, కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు ప్రక్షాళన

చెత్త తొలగించక ముందు డంపింగ్ యార్డ్... చెత్త తొలగించాక ...

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మండలంలోని యాళ్ళవాని గరువు రూరల్ పంచాయతీ ఏరియాలో ఏపుగా డంపింగ్ యార్డ్ కొండను తలపించే విధంగా ఉండడంతో వచ్చే వర్షాకాలం దుర్వాసన వెదజల్లే అవకాశం ఉన్నందున దీన్ని దృష్టిలో పెట్టుకుని, ఆ ప్రాంత నివాసుతులు కోరిక మేరకు వెంటనే స్పందించి రూరల్ పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు చొరవ తో జెసిబి సహాయంతో వారి సిబ్బందితో క్లియర్ చేశారు.

## టెక్నికల్ కోర్సులతో కాలేజీ ప్రారంభిస్తాం

- ప్రస్తుతం విద్యార్థుల కన్నా సిబ్బంది సంఖ్య ఎక్కువ
- దేవస్థానం చైర్మన్ సుధాకర్ రావు

**మైలవరం / కామవరపుకోట,మేజర్ న్యూస్:** మెట్ట ప్రాంతమైన కామవరపుకోట మండల కేంద్రంలో ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుచున్న జూనియర్ కాలేజీలో విద్యార్థుల సంఖ్య తగ్గటంతోనే అడ్మిషన్లు నిలుపుదల చేసినట్లు దేవస్థానం చైర్మన్ ఎస్‌వివిఎస్ సుధాకర్ రావు తెలిపారు. మంగళవారం సాయంత్రం మైలవరం ఆయన కార్యాలయం నందు కామవరపుకోటకు చెందిన 100 మంది సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని పలువురు చైర్మన్ సుధాకర్ రావుకి అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుతం విద్యార్థుల కన్నా సిబ్బంది ఎక్కువగా ఉన్నారని అడ్మిషన్లు కోసం విద్యార్థులు రాకపోవడం తోనే అడ్మిషన్లు నిలుపుదల చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి నామమాత్రపు ఫీజులతో కాలేజీ నడుపుతున్నప్పటికీ ఆధునిక టెక్నాలజీ అపోహలతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు సైతం ప్రైవేట్ కాలేజీల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం ఎయిడెడ్ హోదా పోయినప్పటికీ విద్యాభివృద్ధి లక్ష్యంగా కాలేజీ నడపబడుచున్నదని, మండలంలో ఉన్న మిగతా ఇంటర్ కాలేజీలలో కూడా తగినంత మంది విద్యార్థులు లేరని గత ఏడాది 23 మంది మాత్రమే వివిధ కోర్సులలో కాలేజీలో చేరడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ ప్రాంత విద్యార్థులకు కావలసిన ఐటిఐ,పాలిటెక్నిక్ వంటి వృత్తి విద్య కోర్సులతో కాలేజీ నిర్వహణ కోసం దరఖాస్తు చేయడం జరిగిందని అనుమతులు రాగానే తక్కువ ఫీజులతో ప్రారంభించడం జరుగుతుందని సుధాకర్ రావు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీవీఎస్ రాజు, వీరమల్ల మధు, మెడంకి రాజారావు, సిరిగినేటి తారక శ్రీనివాసరావు, మున్నంగి శ్రీనివాస్, సౌజన్ సాయి ఉన్నారు.